LVPEI

So that all may see

L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

# ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థను సందర్శించిన కౌంటెస్ ఆఫ్ వెస్సెక్స్

# నవజాత శిశువులలో అంధత్వ నివారణకై భాగస్వామ్యం

హైదరాబాద్, ఏప్రెల్ 29, 2019: క్వీన్ ఎలిజబెత్ డైమండ్ జూబిలీ ట్రస్ట్ (క్యూఈడిజెటి) వైస్-పేట్రన్ కౌంటెస్ ఆఫ్ వెస్సెక్స్ తమ ట్రస్ట్ మద్దతునిస్తున్న ఆర్వోపీ (రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ) కార్యక్రమ ప్రభావాన్ని చూడటానికి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థను సందర్శించారు.

అపరిణత శిశువులు వారి కళ్ళను ప్రభావితంచేసే రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీకి (ఆర్వోపి) గురవుతారు. ఎల్విపిఇఐలోని న్యూబార్న్ ఐ హెల్త్ అలయన్స్ (నెహ) ప్రస్తుత డైరెక్టర్ డా సుభద్రా జలాలీ 1998లో సంస్థ కల్లం అంజిరెడ్డి ప్రాంగణంలో శిశువులు అంధులుకాకుండా సంరక్షించడానికి ఆధునిక ఆర్వోపీ సేవలను స్థాపించడంలో ముఖ్య భూమిక వహించారు. గత 20 సంవత్సరాలుగా, ఎల్విపిఇఐ బృందం 20,900 కంటే ఎక్కువ శిశువులను పరీక్ష చేసారు. 16,100 కంటే ఎక్కువ కళ్ళకు అత్యాధునిక లేజర్ ప్రక్రియలు మరియు శస్త్రచికిత్సలతో చికిత్స చేసారు. చికిత్స చేసిన అతిచిన్న శిశువు బరువు 550 గ్రాములు కాగా పెద్ద శస్త్రచికిత్స చేయించుకున్న అతిచిన్న శిశువు బరువు 1100 గ్రాములు. ఎల్విపిఇఐ డా జలాలీ కృషిద్వారా హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంటనగరాల నియోనేటల్ సంరక్షణా విభాగాలలో మొట్టమొదటి నగరవ్యాప్త ఆర్వోపీ కార్యక్రమాలను ఏర్పాటు చేయడంలో ఒక కీలకమైన భూమికను పోషించింది. ఒడిషాలోని ఎల్విపిఇఐ ప్రాంగణంలో డా తాపస్ ఆర్ పధి ఇదేవిధమైన కార్యక్రమ ప్రతికృతి తయారుచేస్తున్నారు.

గత ఐదు సంవత్సరాలుగా క్వీన్ ఎలిజబెత్ డైమండ్ జూబిలీ ట్రస్ట్ తెలంగాణా మరియు ఒడిషా రాష్ట్రాలలో, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సన్నిహిత సహకారంతో ఆర్వోపీ కార్యక్రమానికి మద్దతునిస్తున్నది. ఈ కార్యక్రమంలో ఎల్విపిఇఐ ఒక ముఖ్య భాగస్వామి. తన సందర్శన సమయంలో కౌంటెస్ ఆఫ్ వెస్సెక్స్ ఎల్విపిఇఐ పీడియాట్రిక్ మరియు ఆర్వోపీ బృందాలతో సంభాషించి, ముందు మార్గంగురించి చర్చించారు. ఈ కార్యక్రమ భాగస్వామ్య ఏజన్సీ పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ సీనియర్ ప్రతినిధులుకూడా ఇందులో పాల్గొన్నారు. కౌంటెస్ ఆఫ్ వెస్సెక్స్ గౌరవార్థం హైదరాబాద్ మరియు డిల్లీలలోని బ్రిటిష్ హై కమిషనర్ ఆఫీసులు నిర్వహించే కీలక సమావేశాలలోకూడా డా జలాలీ భాగంగా ఉంటారు.

LV Prasad Eye Institute

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1986-87 హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పథమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చి ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్ధ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 19 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 180 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

డా శ్రీదేవి యడవల్లి

హెడ్ – కమ్యూనికేషన్స్ అండ్ కార్పోరేట్ రిలేషన్స్,

ఫోన్: +91 040 23547254, +91 040 30612444; Mobile: +91 9849171895

ఈమెయిల్:: ysreedevi@lvpei.org వెబ్-సైట్: www.lvpei.org